
ప్రతాప వెంకటసుబ్బారాయుడు

# ఈ నెల జోకిస్ట్





రాము : అదేంట్రా ! ఎగ్జామ్ ఎలా రాసావంటే అలా పేపరు చింపి చూపుతున్నాడు.

రవి : వాళ్ళ నాన్న టీవీ డాన్స్ షోలకి జడ్జిగా వెళ్తుంటాడులే, ఆ అలవాటులో వీడు కూడా వచ్చిందిలే



సైకియాట్రిస్ట్ : ఏంటండీ మీరిద్దరూ మీ అబ్బాయిని తీసుకొచ్చారు ? ప్రాబ్లమ్ ఏంటీ ?

అబ్బాయి : వాళ్ళు నన్ను తీసుకురాలేదు.. నేనే వాళ్లను తీసుకొచ్చాను. వీళ్ళు నన్ను సరిగ్గా పెంచకుండా కోతి కొమ్మచ్చి, దొంగాపోలీసు ఆడుకుంటున్నారు.



వినోద్ : నవ్వుతూ బ్రతకాలిరా

త్రినాథ్ : పెళ్ళయిన తర్వాత అది అసాధ్యం కదా ?



కొడుకు : రామనాథం డౌన్ డౌన్...

తండ్రి : ఒరేయ్ !! మా నుండి నువ్వూ కోడలూ, వేరవ్వడానికి అంగీకరించలేదని ఇలా ధర్నాలు,బంద్‌లు రోడ్డు మీద వంటలు, నా స్కూటర్ రోకోలు చెయ్యడం ఏం బాగా లేదురా..



సుబ్బారావు : ఓసారి ఈ వారం వీక్లీ ఇస్తారా ? చదివేసి ఇచ్చేస్తాను .

రామారావు : మా పేపర్లు వీక్లీలు చదవడం వరకూ బాగానే వుంది కానీ, క్విజ్‌లు, పజిల్స్ ఉన్న పేజీలు చింపేసి మీరు పంపించుకోవడం ఏం బాగాలేదు.

